

# నిమిషానికి అటూ ఇటూ

ప్రవీణ

కిటికీలోంచి సూర్యకిరణాలు సూటిగా వచ్చి మూసుకున్న కళ్ల మీద పడ్డాయి. విసురుగా ఓ గాలి తెమ్మెర వచ్చి నిద్రిస్తున్న నా శరీరానికి బలంగా తగిలింది. దాంతో మెలకువ



## టి.వి. కొత్తస్టార్

ఈ అమ్మాయి పేరు మోనావాసు. టీవీల్లోకి వచ్చిన కొత్తస్టార్. మిలి అనే సీరియల్‌లో నటిస్తున్న మోనా కటవుట్లు ముంబై సిటీలో దర్శనమిస్తున్నాయి. *21* ఏళ్ళ ఈ ముద్దు గుమ్మ గతంలో స్టార్‌గోల్డ్‌లో యాంకర్. మ హేష్‌భట్ సినిమాలో కూడా యాక్ట్ చేస్తోంది. ఆ సినిమాలో ముద్దులుంటాయా లేదా అని ప్రేక్షకులు అడుగుతున్నారు. ఎందుకంటే కొత్త హీరోయిన్లకు ఎక్కువగా కిస్ సీన్స్ పెట్టే అలవాటు భట్‌కి వుంది కాబట్టి!

వచ్చింది నాకు. కళ్లు నులుము కుంటూ లేచి గదంతా కలియజూ శాను. మేం గడిపిన విశృంఖల మైన రాత్రికి అద్దం పడుతున్న ట్లుగా ఉందా గది. చుక్క కూడా మిగలకుండా పూర్తిగా ఖాళీ అయిన విస్కీసీసాలు అడ్డంగా పడి ఉన్నాయి. కిటికీల్లోంచి బలంగా వీస్తున్న గాలికి గదిలో పరిచిన కార్పెట్‌పై పడి ఉన్న ఆ సీసాలు అటూ ఇటూ దొర్లుతు న్నాయి.

నాక్కాస్త దూరంలో ఒళ్లు మరిచి గురకలు కొడుతూ నిద్రిస్తున్న రాజేష్, ప్రీతమ్‌లకు ఇప్పట్లో మెలకువ వచ్చేలా లేదు. మేం రాత్రి బాగా మందు కొట్టడం వల్ల కైపు ఎక్కువై ఏం చేస్తున్నామో తెలి యని పరిస్థితుల్లో ఒంటిమీదున్న షర్టు విప్పి నాట్యం చేశాం కాబోలు అవో పక్కన పడి ఉన్నాయి. కింద ఓ పక్కగా పడి ఉన్న నా షర్ట్ తీసు కొని వేసుకుంటూ బాత్‌రూం వైపు నడవసాగాను. నా కాల్లోకి కసుక్కున షార్ప్‌గా మొనదేలి ఉన్న వస్తువేదో దిగింది. బహుశా పగిలిన గ్లాసులోని గాజుపెంకు అయివుంటుంది. నొప్పి భరించలేక 'అబ్బా' అంటూ అలాగే కూలబడి పోయాను. అరి కాలు తిప్పి చూసుకొని బాగా లోతుగా దిగిన గాజు పెంకును లాగాను, దాంతో పాటు గాయం లోంచి బయటికి ఉబికి వస్తున్న రక్తాన్ని ఎలా ఆపాలో తెలియక అక్కడే టీపాయ్ మీదున్న 'టిష్యూ పేపర్ల' బొత్తిని అమాంతంగా అలాగే గాయంపైన ఉంచాను. రక్తం చుక్కలు ఇంకిపోసా గాయి. గదిలో మరోవైపు నా స్నేహితురాలు 'షీల' ఒంటిని సగం మాత్రమే కప్పి ఉంచిన దుస్తుల్లో ఒళ్లు తెలీకుండా పడుకొని ఉంది. గదినిండా పరచి ఉన్న ప్లేట్లల్లో సగం సగం తిని వదిలేసిన పదార్థా లూ, యాష్‌ట్రేల్లో కాల్చి పారేసిన సిగరెట్ పీకలూ ఉన్నాయి. తప్పతాగి ఒళ్ళు తెలియని స్థితిలో విసి రేస్తే పగిలిన గ్లాసుల సీసపు ముక్కలు సూర్యకిర ణాల తాకిడికి మెరుస్తూ చూసుకొని నడవండి అని హెచ్చరిక చేస్తున్నట్లుగా ఉన్నాయి. నేను కాస్త ముందుగా గమనించి ఉంటే నాకీ గాయం అయ్యి

ఉండకపోయేది అనుకుంటూ మంచంవైపు చూసాను. రాహుల్, సీమా ఇంకా వదలని మత్తులో శవాల్లా పడివున్నారు. నేనొక్కణ్ణే నిద్రలేవడం వల్ల ఏం చేయాలో తోచక కాలక్షేపానికన్నట్లుగా గదంతా కలియజూస్తున్న నాకు ఇవేవీ కొత్త దృశ్యాలు కావు. స్నేహితులతో అలాంటి పార్టీలు గతంలో ఎన్నోసార్లు చేసుకున్నాను. ఈసారి న్యూ ఇయర్‌కి ఆహ్వానం పలికే పార్టీని సెలబ్రేట్ చేసుకోవడానికి వారం ముందే నాస్నేహితులతో కలిసి శ్రీలంకలోని 'గాలె' ప్రాంతానికి వచ్చాను. ఇక్కడ సాగర తీరాన ఉన్న ఈ రిసార్ట్స్‌లో ఒక కాటేజ్‌ని ఇంటర్నెట్ ద్వారా నెలక్రితమే రిజర్వ్ చేసుకున్నాము. చేతినిండా డబ్బు, అందమైన ప్రదేశం, అన్ని వసతులూ ఉన్న కాటేజ్, ఆనందపు అంచులు తాకడానికి కొదవేం ఉంది.

నేనిలా ఆలోచిస్తున్నంతలో నా కాలికి అదిమి పట్టిన టిష్యూలు మొత్తం నెత్తురుతో తడిసినట్టున్నాయి. నా చేతికి జిగటగా తగిలాయి. అలాగే కుంటుకుంటూ నడిచి బాత్‌రూంలోకి వెళ్లి గాయాన్ని చల్లటి నీళ్లతో శుభ్రంగా కడిగాను. నెప్పి ఎక్కువగా లేదు. రక్తస్రావం అగడానికి టవల్ తీసి కట్టుకట్టాను. ఐదు నిమిషాల్లో ఫ్రెష్ అయ్యి గదిలోకి వచ్చి రూమ్ సర్వీసుకి ఫోన్ కలిపి కాఫీ ఆర్డర్ చేసి గదిని శుభ్రపరిచేందుకు 'బోయ్స్‌ని' పంపమని చెప్పాను.

ఆదమరచి నిద్రిస్తున్న 'షీలా' వీపుపై చరిచాను. అచ్ఛాదన లేని వీపు చుర్రుమన్నట్టుంది దిగ్గున లేస్తూ ''అబ్బా, గౌతమ్ ఏమిటీ మోటు సరసం – ఇంకాసేపు పడుకోనివ్వు'' అన్నది నిద్ర మబ్బులోనే.

''సరసం, గిరసం ఏం లేదు గానీ అందరూ త్వరగా లేవండి రూమ్ క్లీనింగ్‌కి బాయ్స్‌ని రమ్మన్నాను'' అన్నాను అరుస్తూ.

''అబ్బ ఏం తొందర్రా.... ఇంకాసేపు పడుకుందాం అన్నాడు అప్పుడే మెలుకువలోకి వస్తున్న రాహుల్ మత్తు వదలని కంఠంతో ముద్దుగా.


''ఒరేయ్ మనం నిన్న సాయంత్రం కలిసిన ఫిషర్ మ్యాన్ (జాలరి) ఈ రోజు త్వరగా వస్తే ఫిషింగ్ నేర్పుతానన్నాడు కదా. ఊరికే మందుకొట్టడం, పడుకోవడమేనా సరదాగా అలా వెళ్లొద్దాం పద, త్వరగా లేచి తెమలండి''.. అంటూ వాటర్ జగ్గులోని నీళ్లు అందరిపైకీ చిలకరించసాగాను.

అందరూ విసుక్కుంటూనే అయినా చేపలు వేటాడాలన్న సరదాతో లేచారు. ఇంతలో కాలింగ్ బెల్ మోగింది. నేను వెళ్లి డోర్ తెరిచి బోయ్ తెచ్చిన కాఫీ తీసుకొని అందులో నాకు సరిపోయేటంత చక్కెర వేసి కలిపాను. మెల్లిగా సిప్ చేస్తూ బాయ్‌ని రూమ్ శుభ్రపరచమని చెప్పి కిటికీ గుండా కనబడుతున్న సుందరమైన దృశ్యాన్ని చూస్తూ నిలబడ్డాను. సాగరపు ఒడ్డున ఉన్న పచ్చటి కొబ్బరి చెట్టు ఒత్తుగా కాసిన కొబ్బరి బోండాల బరువుకు ఒరిగినట్లుగా ఉన్నాయి. దూరంగా నీలాకాశం, సముద్రం కలిసిపోయినట్లుగా కనబడుతున్నాయి. నీలం, ఆకుపచ్చ, విభిన్న వర్ణాల్లో కలగలిసిపోయిన ఆ ప్రకృతి దృశ్యం చెప్పలేనంత అందంగా ఉంది. ఇసుక తిన్నెల్లో సూర్యకిరణాల తాకిడికి అక్కడక్కడ ఇసుకరాళ్లు చమక్కుమంటూ మెరుస్తున్నాయి. పడవలేసుకొని జాలర్లు చేపల వేటకు బయలుదేరారు. కొందరు జాలర్లు ఒడ్డునుండే వలలు, గాలాలు వేసి ఉంచారు. నేనలా తదేకంగా ఆ దృశ్యాల అందాన్ని వీక్షిస్తుండగానే అల్లంత దూరాన సముద్రంలో ఏదో తెల్లగా మంచుకొండ లేచివచ్చినట్లన్పించింది. ఆ తెల్లటి కొండ కదులుతూన్నట్లుగా అన్పించింది. అది ఇటువైపే వస్తూంది. మొదట భ్రమ అనుకున్నాను. కాదు... కాదు నిజమే. ఆ తెల్లటి కొండ నిమిషం ముందు వరకలా నా కళ్లకు అందంగా గోచరించిన దృశ్యాన్ని చెరుపుతూ నేనున్న కాటేజీ వైపు వేగంగా నురగలు కక్కుతూ వచ్చేస్తోంది. ఏదో తెలియని భయంతో నా ఒళ్లు గగుర్పొడిచింది. నేను హెచ్చరికగా అరిచేలోపే ఆ కొండలాంటిది వచ్చి మేమున్న కాటేజీని

## బాయ్‌ఫ్రెండ్స్ లేరు

**బెంగాలీ** అమ్మాయి రిమి 'ధూమ్'లో అదరగొట్టిపడేసింది. ఆ తరవాత చాలా సినిమాల్లో అవకాశాలు వస్తున్నాయి. ''నిర్మాతలు నాకోసం వెతుక్కుంటూ వస్తూ మరీ ఇస్తున్నారు ఛాన్స్‌లు. అందరు నన్ను లక్కీగర్ల్ అంటున్నారు. కాని ఒక ఫ్లాప్ ఇస్తేచాలు ఆ బిరుదుని నానుంచి లాక్కుంటారు'' అంటుంది రిమి. తనకొక్క బాయ్ ఫ్రెండ్ కూడా లేడంటున్న రిమికి కరీనా కపూర్ అంటే ఇష్టమట. కరీనాని అందరూ అపార్థం చేసుకుంటారు నోటిదురుసని. నిజానికి తను చాలా మంచి అమ్మాయి అంటుంది.






'ఢీ'కొంది. ఏం జరిగిందో గ్రహించేలోపే నా కాళ్ల కింద ఫ్లోర్ కదిలినట్లయ్యింది. పిల్లర్లపై ఎత్తుగా నిర్మించిన ఆ కాటేజీ కుప్పకూలుతుందని గ్రహించిన నేను భయంతో గట్టిగా కళ్లు మూసుకున్నాను. ఆ తర్వాత ఏం జరిగిందో నాకు తెలియ లేదు. నేను తిరిగి స్పృహలోకి వచ్చేసరికి ఏవో మాటలూ, రోదనలూ, ఓదార్పులూ, అదిలింపులూ వినబడుతున్నాయి. నా ఒళ్లంతా నొప్పులుగా ఉంది. నా కాలు కదలపలేనంత నెప్పిగా ఉండడంతో లేచి కాలు వంక చూసుకున్నాను. భయంకరంగా ఇంతలావు వాచి వున్న కాలుని చూసి భయంతో అరిచాను. ''రాహుల్, షీలా చూడండి నా కాలెలా వాచిందో'' పెద్దగా అరుస్తూ చుట్టూ కలియజూసాను. వాళ్ళెవరూ లేరు. నా చుట్టూ అంతా గందరగోళంలా ఉంది. అంతా ఎవరెవరో కొత్త వ్యక్తులు ఉన్నారు. వాళ్లందరూ దుమ్ము కొట్టుకుపోయి, గాయాలతో ఉన్నారు. అందరి ముఖాల్లో భయాందోళనలూ, దుఃఖం, దైన్యం నిండి వున్నాయి. నేను రోదనలు వినబడుతూన్న వైపు చూశాను.

... షాక్ అయ్యాను... మైగాడ్... అక్కడ గుట్టలు గుట్టలుగా శవాలు పడి ఉన్నాయి. ఆ శవాల గుట్టలవైపు చూస్తూ తమ వాళ్ల శవాల్ని గుర్తుపట్టి రోదిస్తున్నవాళ్లూ, తమ వాళ్లెవరో తేల్చుకోలేక రోధిస్తూన్నవాళ్లనూ చూస్తుంటే నా కడుపులో పేగులు బాధతో లుంగచుట్టుకుపోతున్నట్లుగా అయ్యాయి. అప్పుడు గుర్తుకువచ్చింది. అవునూ... 'నా సహచరులేరీ...? మైగాడ్' వాళ్లేమయిపోయారు.

నేను దిగ్గున లేచి నిలబడబోయాను. నొప్పితో కాలు తెగిపోతుందోమోననిపించింది. కదలలేని స్థితిలో అలాగే చతికిలబడ్డాను. నాకు ఆకలితో కళ్లు తిరుగుతున్నాయి. కడుపులో పేగులు అరుస్తున్నట్టుగా అన్పించసాగింది. విచిత్రంగా అన్పించింది. అంతటి బీభత్సం జరిగి ఇంతటి విషాదం చూసిన తరువాత కూడా మనిషిలోని ఆ ఆకలి చావదేం? నాకా క్షణంలో అర్థమయ్యింది. మనిషి జానెడు పొట్టకోసం ఎందుకు అన్ని తిప్పలు పడతాడో. ఇంతలో ఎవరో నా చేతిలో ఆహారపు పొట్లం పెట్టారు. నేను గబగబా ఆ పొట్లాన్ని విప్పాను. చల్లారి పోయి గట్టి పడిన నాలుగు ఇడ్లీలు ముతకరవ్వతో చేసినట్లుగా ఉన్నాయి. వాటిపైన కొంచెం చట్నీ వేసి ఉంది. ఆకలికి తాళలేక ఇడ్లీ తుంపి ఆ ముక్క చట్నీలో అద్ది నోట్లో పెట్టుకున్నాను. వాంతి అయ్యేలా అన్పించింది. ఆ క్షణంలో మా ఇంట్లో రోజూ మేము వృధాగా పారవేసే ఆహారపదార్థాలు గుర్తుకువచ్చాయి. ఆ క్షణంలో నాకు అమ్మానాన్నలు గుర్తుకువచ్చారు. నేనెక్కడున్నానో తెలియని వాళ్ల పరిస్థితి ఎంత అగమ్యగోచరంగా ఉందో? అనాలోచితంగా నా చెయ్యి ఎప్పుడూ జేబులో ఉండే సెల్‌ఫోన్ కోసం తడిమింది. అదెక్కడో పడిపోయినట్లుంది. ఇంతలో అక్కడ సహాయక చర్యలు చేపట్టిన సిబ్బందిలోని వ్యక్తి నా పక్కనుండి నడుచుకుంటూ వెళ్తున్నాడు. అతన్ని పిలిచి ''ఐ నీడ్ హెల్ప్'' అన్నాను. నా గొంతు నీరసంగా పలికింది.

అతనికి ఇంగ్లీషు రాదులా ఉంది. నేను చెప్పే విషయం అర్థం చేసుకోలేకపోతున్నాడు. నాకు సింహాళం రాదు. అతనికీ నాకూ మధ్య కమ్యూనికేషన్ పొసగలేదు. అతను వెళ్లి కాస్త ఇంగ్లీషు తెలిసినతన్ని తీసుకొచ్చాడు. ఆ వ్యక్తికి నేను నివసించే ప్రాంతం, నా ఇంటి అడ్రసూ, ఫోన్ నంబరూ, నా తల్లితండ్రులు పేర్లూ తెలిపాను. నా వాళ్లకు సమాచారం అందివ్వమని కోరాను.

సుమారు ఇరవై నాలుగ్గంటల తరువాత ఫ్లయిట్‌లో బయలుదేరాను. ఇంటికి చేరుకున్న పదిరోజులకు గానీ నేను శారీరకంగా, మానసికంగా కోలుకోలేకపోయాను. ఇంచుమించుగా నా స్నేహితులందరూ ఇదే పరిస్థితుల్లో నాలాగే ప్రాణాలతో బయటపడ్డారు. జరిగిందేమిటంటే భయంకరమైన జల భూకంపం కారణంగా ఉవ్వెత్తున ఎగిసి వచ్చిన కెరటం సాగరంలోకి లాగకుండా అదృష్టవశాత్తు మమ్మల్ని బయటికి విసిరివేయడంతో అందరమూ ప్రాణాలతో బయటపడ్డాము. కానీ ఆ రక్షణ శిబిరంలో ఇరవై నాలుగుగంటలూ 'సునామీ' అనే జలభూకంపం బారిన పడిన ఆ గ్రామ ప్రజలతో గడిపి వాళ్ల దైన్య స్థితిని చూసిన నాలో ఒకలాంటి అంతర్మథనం మొదలయ్యింది. నా ఆలోచనా సరళిమారింది. ఇప్పుడు నాకు మా ఇంట్లో ఎన్నో రకాల వంటకాలు సిద్ధంగా వుంచిన డైనింగ్ టేబుల్‌ని చూస్తే ఒక మనిషి ఆకలి తీరడానికి ఇన్ని రకాల వంటకాలు అవసరమా అనిపిస్తుంది. దుస్తులు మార్చుకోవడానికి వార్డ్‌రోబ్ తెరిస్తే శరీరం దాచుకోవడానికి అంత ఖరీదైన, వెరైటీ అయిన దుస్తులు అవసరమా? అన్న ప్రశ్న రేకెత్తసాగింది. ఒకసారి ఇండియా మ్యాప్‌ని పరిశీలించాను. న్యూస్‌పేపర్లు తిరగేసి సునామీ బారిన పడిన ప్రాంతాల గురించి వివరాలు తెలుసుకున్నాను. అందులో నుండి ఒక గ్రామాన్ని ఎన్నుకున్నాను. ఆ రాత్రంతా ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చాను.

మరునాడుదయాన్నే 'డాడీ'ని కలిసి నా మనసులోని కోరికను తెలిపాను.

''డాడీ,... నేను ఆ గ్రామాన్ని అడాప్ట్ చేసుకుంటాను. నాకీ అవకాశాన్ని కల్పించండి. ఆ గ్రామాన్ని దత్తత చేసుకొని అక్కడి వాళ్ల బతుకుల్లో వెలుగు నింపుతాను'' అన్నాను.

నా మాటలు విన్న నాన్నగారు నన్ను ఆలింగనం చేసుకున్నారు. నా వెన్నుతడుతూ నాకు అభినందనలు తెలిపారు.

ఆరోజు నిమిషం ముందు నా కళ్లెదురుగా ఉన్న ప్రశాంతమైన, సుందరమైన దృశ్యాన్ని చెరిపి బీభత్సం సృష్టించిన 'సునామీ' ఆ నిమిషం ముందువరకూ విశృంఖలైన జీవితం పట్ల మక్కువ కలిగిన నా మనసులోని బీభత్సాన్ని పారద్రోలి ప్రశాంతంగా మార్చి నన్ను దేశం పట్ల ఒక బాధ్యత గల పౌరునిగా నిలిపింది.

ఏ నిమిషంలో ఎక్కడ ఏం జరుగుతుందో ఎవరూహించగలరు....? ఇలాంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల పోయిన ప్రాణాలను తిరిగి తేలేక పోయినా ప్రాణాలుండీ జీవచ్ఛవాలలా మారిన బతుకుల్లో వెలుగును నింపాలన్న ఆ కాంక్షతో ముందడుగువేశాను.

డాడీ, కళ్లల్లోండి నీటి బిందువులు రాలాయి. అవి నేను తీసుకున్న అమూల్యమైన నిర్ణయానికి వదిలిన ఆనందభాష్పాలో లేక గాజుపెంకు వల్ల అయిన గాయానికి సమయానికి సరిఅయిన చికిత్స అందక కుళ్లిన కాలు తొలగించడం వల్ల వికలాంగుడి నయిన నేను క్రచ్ సహాయంతో నడుస్తూండడం వల్ల తండ్రి మనసుకు కలిగిన బాధ వల్లనో....?

★